ప్రజాశక్తి
మంగళవారం 4 మార్చి, 2025
5
శ్రీకాకుళం

నేటి నుంచి ఎఫ్‌ఎ-4 పరీక్షలు

ప్రజాశక్తి - టెక్కలి

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఎఫ్‌ఎ-4 పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఒకటి నుంచి 9వ తరగతి వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉదయం, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించనున్నారు. పూటకు రెండు పరీక్షలు చొప్పున నిర్వహించనున్నారు. ఉదయమే 9వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో ఉన్న పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాత్రం సమీపంలోని ఏదో ఒక ప్రాథమిక పాఠశాలలో పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఇప్పటికే క్లస్టర్ సముదాయాలకు చేరుకున్నాయి.

ఆప్కాస్ రద్దుకు ప్రభుత్వ యత్నం

- ఆందోళనలో మున్సిపల్ కార్మికులు
- రద్దు చేయాలని డిమాండ్

ప్రభుత్వం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులపై సవతి ప్రేమ ప్రదర్శిస్తోంది. ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలోని టిడిపి, జనసేన పార్టీలు కార్మికులకు హామీలు కురిపించాయి. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని, పర్మినెంట్ చేస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చాయి.కానీ వాటిని అమలు చేయకపోగా ఏకంగా ఆప్కాస్‌ను రద్దు చేసేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం పూనుకుంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాష్ట్రప్రభుత్వం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల పేరుతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ అతితక్కువ జీతాలు ఇస్తోంది. తమను పర్మినెంట్ చేయాలని ఎన్నో ఏళ్లుగా వారంతా ఆందోళన నిర్వహిస్తున్నారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, కుటుంబ అవసరాల కోసం కష్టపడి పనిచేస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో ఆప్కాస్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. తాజాగా టిడిపి కూటమి ప్రభుత్వం కార్పొరేషన్‌ను తొలగించి పాత పద్ధతిలోనే ఏజెన్సీల ద్వారా వేతనాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వ నిర్ణయంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఖాళీ అయిన ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. ఈ పనిని అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల పేరుతో భర్తీ చేయిస్తున్నారు. డిగ్రీలు, పిజిలు చదివి ఏ ఉద్యోగాలు రాక అతి తక్కువ జీతాలకు ఎందరో యువకులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్మికులు తెల్లవారు జాము నుంచి రాత్రి పొద్దుపోయే వరకు పనులు చేస్తున్నారు.

గతంలో ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అయినా ప్రవేటు ఏజెన్సీల ద్వారా నిర్వహించే వారు. జీతాలు వారికి ఇస్తే, వారు కార్మికులకు చెల్లించే పరిస్థితులుండేవి. ఇందుకోసం జీతంలో ఒక్క శాతం ఏజెన్సీ తీసుకునేది. కార్మికులు ఇఎస్‌ఐ, పిఎఫ్, జిఎస్‌టిలు ఏజెన్సీలు చెల్లించాలి. గతంలో ఏజెన్సీలు చెల్లించకుండా దోపిడీ చేశాయి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, అప్కాస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఏజెన్సీలను తొలగించి అందరినీ దీని కింద చేర్చారు. వీరికి నాలుగు శ్లాబ్‌ల కింద జీతాలు చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఈ విధానానికి స్వస్తి చెప్పి పాత పద్ధతిలోనే ఏజెన్సీలకు కాంట్రాక్ట్ ఇచ్చేలా టిడిపి కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. దీన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని కార్మికులు కోరుతుండగా, దీన్ని పక్కనపెట్టి అసలుకే మోసం చేసేలా ప్రభుత్వం ఆలోచన చేయడంపై వారంతా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఆప్కాస్ రద్దు యోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కార్మికులు పోరుబాట పట్టారు. పలురూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించాలి. ఆప్కాస్ ఏర్పడి ఇపుడిపుడే వేతనాలు, పిఎఫ్, ఇఎస్‌ఐ వంటి సౌకర్యాలు గాడిలో పడుతున్నాయి. ఏజెన్సీలకు ఇవ్వడం ద్వారా కార్మికులకు సకాలంలో వేతనాలు అందవు. ఏజెన్సీల దయా దాక్షిణ్యాలపై వీరంతా ఆధారపడాల్సి వస్తుంది. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

- ఎం.బలరాం,
ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి

విజేత శ్రీనివాసులు నాయుడు

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో పిఆర్‌టియు అభ్యర్థి గెలుపు
- టిడిపి, జనసేన బలపరిచిన రఘువర్మ ఓటమి
- టీచర్లలో అధికార పార్టీపై వ్యతిరేకత
- 9 రౌండ్ల వరకూ సాగిన కౌంటింగ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం గెలుపు విషయంలో ఉత్కంఠ వీడింది. అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేనకు ఈ ఎన్నికల్లో గురువులు గట్టి గుణపాఠం నేర్పినట్టయింది. ఆ పార్టీలు బలపరిచిన ఎపిటిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మను టీచర్లు ఓడించారు. పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడుకు విజయం అందించారు. తాజా గెలుపుతో ఆయన మూడోసారి మండలిలో అడుగుపెట్టనున్నారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిచిన టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తొలినుంచీ రఘువర్మకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. ఆ తరువాత టిడిపి, జనసేన ప్రజాప్రతినిధులంతా పాఠశాలలకు వెళ్లి మరీ ప్రచారం నిర్వహించారు. అయినప్పటికీ అత్యధిక మంది ఉపాధ్యాయులు రఘువర్మవైపు కన్నెత్తి చూడలేదు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్క తేలేసరికి తుదకు 710 ఓట్ల ఆధిక్యతతో గాదె టీచర్ ఎమ్మెల్సీ విజేతగా నిలిచారు.

తొలి రౌండ్ నుంచీ గాదె ఆధిక్యం

ఈ ఎమ్మెల్సీ స్థానానికి పోలైన 20,791 ఓట్ల లెక్కింపు ప్రక్రియ విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీలోని ట్రిపుల్ 'ఇ' విభాగంలో ఉదయం 8 గంటల నుంచి సాగింది. పోలైన వాటిలో చెల్లనవి 656 ఉన్నాయి. దీంతో 20135 ఓట్లను పరిగణనలోకి తీసుకున్న అధికారులు లెక్కింపు కొనసాగించారు. సాయంత్రం 7.30 గంటల వరకూ 8వ రౌండ్ ముగిసేనాటికి పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి 5900 ఓట్లు (ఎలిమినేట్ అయ్యారు), పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడుకు 7272 ఓట్లు, టిడిపి, జనసేన మద్దతునిచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు 6905 ఓట్లు పోలయ్యాయి. 9వ రౌండ్ (ఆఖరి రౌండ్)లో గాదె శ్రీనివాసులు నాయుడుకు 9237, పాకలపాటి రఘువర్మకు 8527 ఓట్లు దక్కి మొదటి, రెండో స్థానాల్లో నిలిచారు. దీంతో 20135 ఓట్లను లెక్కించినట్టయింది. 710 ఓట్ల (రెండో ప్రాధాన్యత)తో గాదె గెలుపొందారు. తొలి రౌండ్ నుంచీ గాదె శ్రీనివాసులనాయుడు మొదటి ప్రాధాన్య ఓటులో అగ్రభాగాన నిలుస్తూ వచ్చారు. ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పది మంది బరిలో నిలిచినా పై ముగ్గురి మధ్యనే పోటీ నడిచింది. అభ్యర్థుల్లో 15 ఓట్లలోపు వచ్చిన వారిలో పద్మావతి, శివప్రసాద్ ఉన్నారు.

తాజా ఫలితాలు ఏం చెబుతున్నాయి ?

కొద్ది నెలలకే కూటమిపై గురువుల్లో వెగటు పుట్టిందా ? అంటే అవుననే రీతిలో ఫలితాలు ఉన్నాయి. పాకలపాటి రఘువర్మ గెలుపుకోసం ఉత్తరాంధ్ర అంతటా అధికార కూటమిలోని టిడిపి, జనసేన ప్రజాప్రతినిధులు, నాయకులు మద్దతు ప్రచారాలు చేశారు. ఇలా ఉపాధ్యాయ ఎన్నికను రాజకీయం చేయడం టీచర్లలో వ్యతిరేకతను పెంచినట్లు ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది. తరతమ స్థాయిల్లో ప్రలోభాలు, బెదిరింపులూ సాగాయి. తుదకు రఘువర్మను గురువులు ఓడించారు. విజేతగా నిలిచిన గాదె శ్రీనివాసులనాయుడు కూడా ప్రలోభాలు పెట్టినట్టు వార్తలు వచ్చాయి. ఏదేమైనప్పటికీ ఆయన విజేతగా నిలిచారు. పిడిఎఫ్ అభ్యర్థి మాత్రమే ఈ ఎన్నికల్లో నిజాయితీగా మాట్లాడి, విలువలకు ప్రాధాన్యతనిచ్చి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా సమరంలో నిలిచి చెప్పుకోదగ్గ ఓట్లు సాధించారన్న చర్చ కూడా ఉపాధ్యాయుల్లో నడుస్తోంది.

అనుచరులతో కలిసి వస్తున్న శ్రీనివాసులు నాయుడు

ఓడినా, గెలిచినా ఉపాధ్యాయుల మధ్యనే : కోరెడ్ల విజయగౌరి

గెలుపోటములు అనేవి సహజమని, గెలిచినా ఓడినా ఉపాధ్యాయుల మధ్యనే ఉండి పనిచేస్తానని పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి ఈ ఫలితాలపై స్పందించారు.

తీర్పును స్వాగతిస్తున్నాను: రఘువర్మ

టీచర్ల తీర్పును స్వాగతిస్తున్నానని ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ అన్నారు. ఫలితాల అనంతరం ఆయన స్పందించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడుతున్న సిబ్బంది

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శ్రీనివాసులు నాయుడు

'నన్ను నమ్మి గెలిపించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. వారి సమస్యలను మండలిలో లేవనెత్తి పరిష్కరించేందుకు కృషి చేస్తా' అని విజేతగా నిలిచిన పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు.

పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలి

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం, టెక్కలి రూరల్

పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలని ప్రొబేషనరీ ఎస్‌ఐలకు ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి సూచించారు. అనంతపురం జిల్లా పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేసి జిల్లాకు కేటాయించిన ఐదుగురు ప్రొబేషనరీ ఎస్‌ఐలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అత్యుత్తమ సేవలందించాలన్నారు. ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో బేసిక్ పోలీసింగ్ విధానం గురించి పూర్తిస్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు.

టెక్కలి పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

టెక్కలి పోలీస్‌స్టేషన్‌ను ఎస్‌పి మహేశ్వర రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ ప్రజా సమస్యలు పరిష్కార తదితర అంశాలను పరిశీలించి ప్రజల సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి దర్యాప్తు, పురోగతిపై ఆరా తీశారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా నూతన మోటారు వాహన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిరంతరం చేయాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, గ్రామ సందర్శన, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలపై ప్రజలకు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీలను మరింత పటిష్ఠంగా నిర్వహించాలని సిఐ విజయ కుమార్‌ను ఆదేశించారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

లక్ష్యాలు చేరుకోకపోతే చర్యలు

డ్వామా పీడీ సుధాకరరావు

మాట్లాడుతున్న డ్వామా పీడీ సుధాకరరావు

ప్రజాశక్తి - పలాస

అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ బి.సుధాకరరావు అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో పలాస క్లస్టర్ల పరిధిలోని ఎపిడిలు, ఇసిలు, ఎపిఒలు, టెక్నికల్ అసిస్టెంట్లతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అందరం సమన్వయంతో విధులు నిర్వహిస్తే... మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. జిల్లాలో సుమారు రూ. వంద కోట్ల మేర మండల కంప్యూటర్ సెంటర్ల పరిధిలో మెటీరియల్ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వాటిని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం పాండ్స్, ఇంకుడు గుంతలు పనులను తక్షణమే ప్రారంభించి శత శాతం పూర్తి చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు కొత్త ఫారం పాండ్స్ పనులను గుర్తించి అంచనాలను కార్యాలయానికి పంపించాలన్నారు. పని ప్రదేశాల వద్ద ఎస్టిమేషన్, పనికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన వర్క్ ఫైల్ ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద ఉండాలని సూచించారు. జాబ్‌కార్డుదారులకు ఉపాధిని చూపించాలని తద్వారా నిర్దేశించిన లక్ష్యాల పని దినాలను చేరుకోవాలన్నారు. చెరువులు, పంట కాలువల పనులు చేపట్టాలన్నారు. కూలీలకు కనీస కూలి వచ్చేందుకు మార్కింగ్ చేస్తూ పనిని కేటాయించాలన్నారు. గ్రామాల్లో సుస్థిర, శాశ్వత వనరుల సృష్టికి ఉపాధి హామీ ఒక చక్కని వేదికగా మారాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఎపిడిలు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్యాలు చేరుకోకుంటే చర్యలు తప్పవు

నరసన్నపేట: ఉపాధి హామీ సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోకుంటే చర్యలు తప్పవని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి.సుధాకరరావు హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో క్లస్టర్ స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంసిసి స్థాయిలో మెటీరియల్ పనులు పూర్తిచేయడంపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలని పేర్కొన్నారు. రైతులకు, భూగర్భ జలాలు పెంపొందింపచేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫారం పాండ్స్, ఇంకుడు గుంతలు వంటి పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. వంద రోజుల పని దినాల కల్పన, అడిగిన వారందరికీ ఉపాధిని కల్పించడం అనే అంశాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ప్రతి పంచాయతీ పరిధిలోను ఉపాధి పనులు చేపట్టారని ఆయా మండలాలకు నిర్దేశించిన లక్ష్యాలను శాతం చేరుకోవాల్సిందే అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు. సమావేశంలో ఎపిడి కె.లోకేశ్వరరావు పాల్గొన్నారు.

చిక్కిన గంజాయి ముఠా

● నలుగురు అరెస్టు ● 26 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - పలాస

పలాస - కాశీబుగ్గ మున్సిపాల్టీ పరిధిలో వేర్వేరు చోట్ల గంజాయి తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి వెంకట అప్పారావు తెలిపారు. ఈ రెండు ముఠాల నుంచి 26.955 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. అప్పు తీర్చడం కోసం గంజాయి అక్రమ రవాణాకు అలవాటుపడ్డ ఒడిశా రాష్ట్రం ప్రకాష్‌ను పలాస రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను మహారాష్ట్రకు చెందిన ప్రకాష్ నరేంద్ర బెహరా, సంజయ్ చౌహాన్ వద్ద రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. ఈక్రమంలో గంజాయి అక్రమ రవాణా చేస్తే అప్పు చెల్లించాల్సిన అవసరం ఉండదని వారు చెప్పడంతో, అందుకు అంగీకరించారు. ఇందులో భాగంగా ఐదు కేజీల గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. కాశీబుగ్గ సాయిబాబా గుడి సమీపంలో గంజాయి విక్రయిస్తుండగా, మరో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 21 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేసి నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకట అప్పారావు

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.P.No:2/2025

Between:-
Simma Venu, S/o late Seetharam Aged 31 years, R/at Door No 2-80,Ramalayam street, Thangivanipeta village, Peddapadu Post. Srikakulam mandal and district. ....Petitioner

And:
1: Palla Gurayya, S/o Late Rama Rao, aged 55 years, R/o Door no.1-14 Peddpadu village and post Srikakulam Mandal and District
2. Botta Venkatamma, W/o varahalu, aged 50 Years, R/o Door no.1-19 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
3. Botta Appala Narasayya, S/o Tatayya, aged 50 Years, R/o Door no.2-12 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
4. Sodumudi Venkata Rao, S/o Suryanarayana, aged 45 Years, R/o Door no.1-19 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
5. Muddada Dasaradha Rao, S/o Appalasuri, aged 55 Years, R/o Door no.1-11 Ramalayam Street, Tangivanipeta, Peddapadu Post, Srikakulam Mandal and District.
6. Kalagadandu Appanna, S/o Late Appalasuri, aged 50 Years, R/o Door no.1-19, Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
7. Mudda Santoshi, W/o Venkata Rao, aged 40 years, R/o Door no.2-10 Mangalam peta village, Gara Mandal,Srikakulam District.
8. Burla Latchanna, S/o ramulu, aged 40 Years, R/o Door no.1-23 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
9. Sadhu Ganapathi, S/o Sadhu Ramulu, aged 45 years, R/o Door no.2-24, Ramalayam Street, Tangivanipeta,Peddapadu Post, Srikakulam Mandal and District.
10. Botta Chinnaappanna, S/o Late Tatayya, aged 45 years R/o Door no.1-15 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
11. Korada Laxmayya, S/o Appala Narasayya, aged 40 years R/o Door no.1-17 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
12. Bagu Papanna, S/o Late Dalayya, aged 50 years R/o Door no.1-19 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
13. Lakshminarasayya, S/o Chinna Narayana Rao, aged 40 years, R/o Door no.2-14 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
14. Lakshmayya, S/o Korada Venkata Rao, aged 50 years, R/o Door no.2-15 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
15. Botta Ramayya, s/o Late Thavudu, aged 40 years, R/o Door no.1-10 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
16. Botta Dhanalakshmi, S/o Late Gopal, aged 45 years, R/o Door no.1-24 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
17. Simma Gopi, S/o Venkata Rao, aged 40 years, R/o Door no.2-19 Ramalayam Street, Tangivanipeta,Peddapadu Post, Srikakulam Mandal and District.
18. Tangi Ramana, s/o Late chinnavadu, aged 50 years, R/o Door no.2-25 Ramalayam Street, Tangivanipeta, Peddapadu Post, Srikakulam Mandal and District.
19. Kalaga Lakshmi, w/o Lakshmana Rao, aged 40 years, R/o Door no.1-26 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
20. Chinni Srinivasa Rao, S/o Late Lakshmana, aged 40 years, R/o Door no.1-40 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
21. Kalaga Lakshmana Rao, S/o Late Asirappadu, aged 50 years, R/o Door no.1-41 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
22. Chodimudi chinnaammadu, W/o Late Gopal, aged 45 years, R/o Door no.1-43 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
23. Vana Amarendra, S/o Late Joga Rao, aged 45 years, R/o Door no.1-50 Vanavanipeta village, Peddapadu Post, Srikakulam Mandal and District
24. Palla Someswara Rao, S/o Palla Venkata Rao, aged 50 years, R/o Door no.1-35 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
25. Palla Venkata Rao, S/o Late Ramaswamy, aged 45 years, R/o Door no.1-37 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
26. Botta Easwar Rao, S/o Late Appayya, aged 50 years, R/o Door no.1-58 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
27. Kalagadandu Applasurmma, W/o Late Appanna, aged 40 years, R/o Door no.1-19 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
28. Tangi Appala Raju, S/o Sriramulu, aged 40 years, R/o Door no.1-60 Tangivanipeta village, Ramalayam street, Peddapadu Post, Srikakulam Mandal and District
29. Ruppa Jayamma, S/o Late Sankara Rao, aged 40 years, R/o Door no.1-52 Tangivanipeta village, Ramalayam street, Peddapadu Post, Srikakulam Mandal and District.
30. Reddi Bheema Rao, s/o Kannayya, aged 40 years, R/o Door no.1-49 Tangivanipeta village, Ramalayam street, Peddapadu Post, Srikakulam Mandal and District.
31. Podilapu Vykuntam, S/o Latchayya, aged 45 years R/o Door no.1-69 Vanavanipeta village, Peddapadu post, Srikakulam
32. Nakka Afisu, S/o Late Jagannadham, aged 50 Years, R/o Door no.1-71 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
33. Nakka Chilakamma, W/o Afisu, aged 55 Years, R/o Door no.1-91 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
34. Nakka Venkati, S/o Apparao, aged 40 Years, R/o Door no.1-19 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
35. Chinni Krishnamma, W/o Nakka Appa Rao, aged 45 Years R/o Door no.1-18 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
36. Sabbi Appanna, S/o Appala Raju, aged 50 Years, R/o Door no.1-82 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
37. Kalaga Lakshmu, S/o Late Ramayya, aged 45 Years, R/o Door no.1-83 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
38. Kalaga Appayya, s/oLate Atchayya, aged 50 Years, R/o Door no.1-85, Peddapadu Village and Post, Srikakulam Mandal and District
39. Mudda Appayamma, W/o china Appanna, aged 45 Years, R/o Door no.1-95, Peddapadu Village and Post, Srikakulam Mandal and District
40. Baddi Appanna, s/o Simmanna, aged years R/o Door no.1-49, Veerapalli village, sarubujjili Mandal, Srikakulam district.
41. Palla Lakshmi, W/o Late Rajappadu, aged 50 Years, R/o Door no.1-55 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
42. Karri Bhaskar Rao, S/o Late Ramappadu, aged 55 Years, R/o Door no.1-76, Peddapadu Village and Post, Srikakulam Mandal and District
43. Korada Chinnavadu, S/o Late Latchanna, aged 40 Years, R/o Door no.1-79, Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
44. Palla Harika, W/o Srinivasa Rao, aged 45 Years, R/o Door no.1-39 Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
45. Muddada Uma, W/o Late sundara Rao, aged 40 years, R/o Door no.1-59 Tangivanipeta village, Ramalayam street, Peddapadu Post, Srikakulam Mandal and District.
46. Nakka Prasad, s/o Late Trinadha, Aged 35 Years R/o Door no.1-113 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
47. Burla Chinna Rao, S/o not known Aged 55 years, R/o Door no.1-119 Peddapadu Village and Post, Srikakulam Mandal and District
48. Bommali Tavitinaidu, S/o Late Appanna, aged 50 Years R/o Door no.1-109 Kothapeta village, Salihundam, Gara Mandal, Srikakulam District.
49. Botta Appanna, S/o Late Gurayya, Aged 45 years, R/o Door no.1-129, Peddapadu Village and Post, Srikakulam Mandal and District
50. Korada Tejeswari, W/o Ganesh, Aged 40 Years, R/o Door no.1-169 Mettakivalasa village, Amadalavalsa Mandal, Srikakulam District.
51. Etcherla Mallasu, S/o Etcherla Narasayya, Aged 37 years, R/o Door No.10-18, Sastrulapeta village, Peddapadu post Srikakulam mandal and district.
52. Botta Ramesh, S/o Gurayya, aged 50 years, R/o Door no.1-129, Peddapadu Village and Post, Srikakulam Mandal and District
53 Baggu Ramarao, S/o late Suri, aged 50 years, R/o Door no.1-129, Peddapadu Village and Post, Srikakulam Mandal and District.
54. Kalagadandu Narusimappadu, S/o late Ramayya, aged 55 years, R/o Door no.1-129, Peddapadu Village and Post, Srikakulam Mandal and District. The petitioners is not known the respondents .....Respondents

పై పిటిషనర్ పై కోర్ట్ వారిని తనని దివాలాదారు ప్రకటించమని కోరుచూ పై కోర్ట్ లో పై నెంబరు I.P.2/2025 పిటిషన్ దాఖలు చేసుకుని ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయనది ఏమనగా **తే.24-03-2025 దిన ఉదయం గం.10:30 ని॥** లకు మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గలఅక్షేపణలు తెలియ జేసుకొనగలరు, లేని యెడల సదరు I.P.2/2025 నెంబరు పిటిషన్‌ను మీ పరోక్షమునందు పై కోర్టు వారు తీర్మానించగలరని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

// BY COURT ORDER //
P. RAMU
ADVOCATE, SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDL OF THE DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P.76/2023 ARC/FSBEL/494/ FSAPLALONS000005080209

Between:-
M/S, FIVE STAR BUSINESS FINANCE LTD. REPRESENTED BY ITS AUTHORISED SIGNATORY...DECREE HOLDER-CLAIMANT
And:-
MERAKA LAVANYA AND OTHER
.....JUDGEMENT DEBTOR OPPONENT

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్లో డిక్రీ హోల్డరుకు రావలసిన పైకము కొరకు జడ్జిమెంట్ డెటార్లు యొక్క ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి ఈ కోర్టునందు తే 17-03-2025దీన వేలం జరుగును. కావున కావలసినవారు పై కోర్టువారి యెదుట **తే 17-03-2025దిన పగలు గం॥ 10-30 ని॥**ల లగాయితు జరుగు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. సదరు వేలంకు సంబంధించిన ఏమైన వివరములు శ్రీకాకుళం జిల్లా కోర్టు సెంట్రల్ నాజర్ గారిని ఆఫీసులోన్నూ, డిక్రీ హోల్డరు తరుపున న్యాయవాది ఆఫీసులోను లభించును.

SCHEDULE

All that piece and parcel of land at Sy No. 62/2 part, Southern side of Peddaveedhi Garden, Yambaram Village, Yambaram Panchayathi, Laxminarsupeta Mandalam, Amadalavalasa Sub Division Srikakulam District
Measuring North South 66 feet or 20.12 mtrs Length, East West 18 feet or 5.48 mtrs Width, To an extent of 132 Sq. yards or 110.51 Sq.mtrs
Bounded by Vacant site :
EAST : Vacant site of Panku Fakeeru
SOUTH : Slabbed House of Meraka Narayana Rao
WEST : Vacant Site of Panku Guruvulu
NORTH: Rastha
N.B: పై షెడ్యూలు ఆస్థి రిజస్టర్ తనఖా దస్తావేజు నెం. 279/2019, తేది : 17-3-2025కు లోబడి వేలం జరుగును.

GORLE SOWJANYA LAXMI
ADVOCATE, SRIKAKULAM,
Cell: 9160764533

ఇంటర్ పరీక్షకు 337 మంది గైర్హాజరు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 337 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్ఐఒ ప్రగడ దుర్గారావు తెలిపారు. ద్వితీయ ఇంటర్ పరీక్షకు 18782 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా, 18,445 మంది మాత్రమే హాజరయ్యారని అన్నారు. మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల ప్రశాంతంగా సాగాయని, ఎక్కడా అవాంచనీయ ఘటనలకు తావులేదని తెలిపారు.

టెక్కలి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. 424 మంది విద్యార్థులకు గాను, 418 మంది హాజరయ్యారు. బిఎస్‌జెఆర్ జూనియర్ కళాశాలలో 289 మందికి గాను, 283 మంది పాల్గొన్నారు. ఎస్‌విఆర్‌కె జూనియర్ కళాశాల్లో 280 మందికి గాను, 273 మంది హాజరయ్యారు.

లావేరు : మండల కేంద్రం లావేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సెకెండ్ ఇయర్ పరీక్షలకు 240 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరెంటెండెంట్ సీమల కృష్ణవేణి తెలిపారు. ఒకరు పరీక్షకు హాజరు కాలేదన్నారు. రెండు స్క్వాడ్ బృందాలు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మాట్లాడుతున్న రవికుమార్

జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాసనసభలో ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో ఉమ్మడి జిల్లాలోని పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేటలో ఉండే ఐటిడిఎ జిల్లాల విభజన క్రమంలో మన్యం జిల్లాకు వెళ్లిపోవడంతో మిగిలిన ఎనిమిది జిల్లాలకు చెందిన గిరిజనులు ఐటిడిఎ లేక పలు సమస్యలు ఎదుర్కొంటూ అవస్థలు పడుతున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఆనాటి సిఎం ఎన్‌టి రామారావు గిరిజనులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ లక్ష్యాలను వైసిపి విస్మరించిందని రవికుమార్ ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటుకు ఇప్పటికే మెళియాపుట్టి, మందస ప్రాంతాల ను గుర్తించినట్లు తెలిసిందని, తక్షణమే సంబంధిత శాఖామంత్రి దీనిపై స్పష్టమైన ప్రకటన చేసి ఎనిమిది నియోజకవర్గాల్లో ఉన్న గిరిజన సమ స్యలపై త్వరగా పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

జాబ్‌మేళాలో 320 మందికి ఉద్యోగాలు

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో 12 కంపెనీల్లో 320 మందికి ఉద్యోగావకాశాలు దక్కాయి. నోడల్ రిసోర్స్ సెంటర్, జెకెసి సంయుక్తంగా నిర్వహించిన ఈ జాబ్‌మేళాను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ ప్రారంభించారు. జాబ్‌మేళాలో నిట్, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి, డెక్కన్ క్రానికల్, ఇసుజు, యాక్ట్ తదితర 12 కంపెనీల యాజమాన్య ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించారు. జాబ్‌మేళాలో 560 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. వారిలో నైపుణ్యం గల 320 మందిని ఆయా కంపెనీలు ఎంపిక చేశారు. ఇంటర్వ్యూల్లో జెకెసి కో-ఆర్డినేటర్ వై.మణికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పోలినాయుడు, అధ్యాపకులు శ్రీనివాస పాత్రో, సిహెచ్ రామమూర్తి, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులు

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సోంపేట : అవగాహన కల్పిస్తున్న మెరైన్ సిఐ రమేష్‌కుమార్

వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని, ప్రధానంగా వేసవిలో వీటి సంరక్షణ అత్యంత కీలకమని ఎపిఎన్‌జిసి కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ వన్యప్రాణుల దినోత్సవాన్ని మండలం చింతాడ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై వన్యప్రాణుల సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. వాటి రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. మానవ అవసరాల కోసం అడవులను నరికి వేయడం వల్ల అవాసాలు కోల్పోయి జనారణ్యంలోకి వస్తున్నాయన్నారు. తాగునీటి సౌకర్యం లేక దాహార్తిని తీర్చుకునేందుకు మైదాన ప్రాంతాలకు వచ్చి చేరుతున్నాయన్నారు. అటువంటి సమయంలో వేట గాళ్ల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆమదాలవలస ఎంఇఒ గెడ్డపు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జీవవైవిద్యం అవసరాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సుజాత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస : వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలాస ప్రత్యేక అధికారి పోతనపల్లి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, జీవవైవిద్యం కాపాడుకోవడం తద్వారా వన్యప్రాణులు చాలా కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఆవాసాల నాశనం, వాతావరణ మార్పు, వేట, అక్రమ రవాణా, మొక్కలు నరికివేత వలన అనేక జాతులకు ముప్పు కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వసంతకుమార్, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, ఇరిగేషన్ అధికారి పి.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ సిబ్బంది కొర్ల మన్మథరావు, సంపతరావు, ఉమా పాల్గొన్నారు.

సోంపేట : వన్యప్రాణుల దినోత్సవ సందర్భంగా సముద్రపు తాబేలు సంరక్షణ నిమిత్తం బారువకొత్తూరులో మెరైన్ సిఐ డివిజె రమేష్ కుమార్ ఆధ్వర్యాన అటవీశాఖ, ట్రీ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా స్థానిక మత్స్యకారులతో కలిసి అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రతిఒక్కరూ వన్య ప్రాణుల సంరక్షణకు బాధ్యత వహించాలని కోరారు.

పాతపట్నం : ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పాతపట్నం అటవీ పరిధి అధికారి అమ్మన్నాయుడు ఆదేశాల మేరకు పి.యశస్వి, అటవీ సెక్షన్, బీటు అధికారులు ఉమా మహేశ్వరరావు, గద్ది ప్రవీణ్‌రాజ్ అవగాహన కల్పించారు. జెడ్‌పిహెచ్, విక్టరీ, అమరాజ్యోతి, ఎస్‌టి, ఎఎన్‌ఎస్‌ఎస్ స్కూళ్లను విద్యార్థులతో మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత, వన్యప్రాణుల సంరక్షణ, తీసుకోవాల్సిన చర్యలు గురించి అటవీ అధికారులు విద్యార్థులకు తెలియజేశారు.

ఘనంగా మహిళా వారోత్సవాలు

పాతపట్నం : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

పాతపట్నం : అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న కిషోర బాలికలు మహిళలో ఇళ్ల వద్ద మొక్కలు నాటించారు. రాత్రి పాతపట్నంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఐసిడిఎస్ పిఒ విమలరాణి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

మహిళలకు సత్కారం

శ్రీకాకుళం అర్బన్ : మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. నగరంలోని కెమిస్ట్రీ డ్రగిస్ట్ భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో కొంక్యాన ట్రస్టు చైర్మన్ కొంక్యాన మురళీధర్, ట్రస్టు సభ్యులు కొంక్యాన వేణుగోపాల్, జెసిఐ అధ్యక్షులు తమ్మినేని ఉషారాణి తదితరులు వివిధ రంగాలకు చెందిన మహిళలు, గృహిణులు సకలాభక్తుల అరుణకుమారి, బోయిన సరోజని, జామి రాధాగౌరి, శశికళ, వారాడ భాగ్యలక్ష్మీ, తంగుడు సీతారత్నం, యాలాల ఇందిర, ఆర్.మహాలక్ష్మి, సిహెచ్ సంధ్యారాణి, పంచాది లక్ష్మీ తదితరులను సన్మానించారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- రణస్థలం

నేత్రాలను పరిశీలిస్తున్న డాక్టర్ యశ్వంత్

మండల కేంద్రంలోని సూర్య ఆస్పత్రికి వద్ద జిల్లా అంధత్వ నివారణా సంస్థ సౌజన్యంతో శ్రీ ఇడదాసుల విద్యా ఆరోగ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం, సూర్య ఆస్పత్రి డాక్టర్ యశ్వంత్ ఆధ్వర్యంలో ఉచిత బిపి, షుగర్, గుండె జబ్బుల స్క్రీనింగ్ క్యాంపు సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఇడదాసుల వెంకట సత్యన్నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్, సూర్య ఆస్పత్రి సహకారంతో సేవా ఫౌండేషన్ గత కొంత కాలంగా ఎన్నో వైద్య శిబిరాలను నిర్వహించిదని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ నేత్ర శిబిరానికి 128 మంది కంటిరోగులు హాజరయ్యారు. వారిలో 33 మందికి ఆపరేషన్ అవసరమని శంకర్ ఫౌండేషన్ బస్సులో విశాఖపట్నం తరలించారు. శిబిరానికి వచ్చిన వారందరికీ భోజన సదుపాయాలు సేవా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశారు. శిబిరంలో డాక్టర్ యశ్వంత్, సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఇడదాసుల తిరుపతి రాజు, సభ్యులు బలివాడ శ్రీనివాసరావు, బేతా నర్సింహులు, శంకర్ ఫౌండేషన్ వైద్యులు, సిబ్బంది, సూర్య ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న డిఇ సుబ్బలక్ష్మి

జలజీవన్ మిషన్ పనులు పరిశీలన

పొందూరు: గ్రామాల్లో ఇంటింటా తాగునీటి సరఫరా కోసం ముమ్మరంగా చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ ఎ.వి.సుబ్బలక్ష్మి అధికారులకు ఆదేశించారు. మండలంలోని రాపాకలో చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాపాక పంచాయతీ పరిధిలోని రాపాకలో రూ.1.16 కోట్లు, ఇల్లయ్య గారి పేటలో రూ.54 లక్షలు, వావిలపల్లి పేటలో రూ.52 లక్షలతో ఇంటింటా తాగునీటి సరఫరా పనులను చేపడు తున్నామన్నారు. ఈమెతో పాటు ఎఇ రాజు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ఖండాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

సరుబుజ్జిలి : మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మండల తెలుగు యువత నాయకులు తాడేల రాజారావు, నూక ప్రభాకర్ ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ ద్వారా 204 పనులకు రూ.18.98 కోట్లు మంజూరు జరిగినట్లు కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్, సిఎం చంద్రబాబు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

పశువుల రవాణాపై కేసు నమోదు

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని అద పాక కూడలి జాతీయ రహదారిపై సోమవారం పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ జగన్మోహనరావు తెలిపారు. బుడుమూరు సంత నుంచి 11 పశువులను విజయనగరం జిల్లా గుర్ల మండలం గుజ్జింగివలసకు చెందిన ఇద్దరు వ్యక్తులు వాహనంలో పశువులను తరలిస్తుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి పశువులను రణస్థలం మండలం కోష్టా గ్రామంలో ఉన్న గోశాలకు తరలించామని పోలీసులు తెలిపారు.

పరామర్శిస్తున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి- సోంపేట, ఇచ్ఛాపురం

మండలంలోని బారువకొత్తూరుకు చెందిన మాజీ సైనికుడు వలిశెట్టి హేమరాజు కుటుంబానికి న్యాయం చేయాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు హేమరాజు కుటుంబ సభ్యులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్కగా చదువుకుని ఉద్యోగం చేసుకుంటున్న ఆయన కుమార్తె తులసీ ఆత్మహత్య చేసుకునేంత అధైర్యవంతురాలు కాదన్నారు. దేశ బోర్డర్‌లో హవల్దార్‌గా పనిచేసిన హేమరాజుకు న్యాయం జరిగేంత వరకు తోడుగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉండే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

షాపులు తొలగించాలని ఆదేశిస్తున్న తహశీల్దార్ జోగారావు

మూడు రోజుల్లో ఖాళీ చేయాలి

ప్రజాశక్తి- లావేరు

పాఠశాల ఆవరణలో అక్రమంగా నిర్మించిన షాపులను మూడు రోజుల్లో తొలగించకపోతే తామే కూల్చేస్తామని తహశీల్దార్ ఎన్ని జోగారావు సోమవారం షాపుల యజమానులకు హెచ్చరించారు. మండల కేంద్రంలోని జెడ్‌పి పాఠశాల స్థలాన్ని కొంతమంది ఆక్రమించి షాపులు నిర్మించారు. ఇటీవల పాఠశాలకు రక్షణగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు రూ.54 లక్షల నిధులు మంజూరు చేయడంతో పాఠశాల స్థలాన్ని సర్వేచేసి హద్దులు ఇవ్వాలని హెచ్‌ఎం, ఎస్‌ఎంసి చైర్మన్ పి.జగన్నాధరావు, లంకలపల్లి రాంబాబు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేయడంతో వారు సర్వేలో పాఠశాల స్థలంలోనే షాపులు ఉన్నట్లు తేల్చారు. షాపులు తొలగించాలని పలు దఫాలుగా రెవెన్యూ అధికారులు చెప్పినా వారు తొలగింపు చేయకపోవడం, మరోవైపు పాఠశాల రక్షణగోడ నిర్మాణ పనులకు అంతరాయం కావడంతో సోమవారం మరోసారి తహశీల్దార్ జోగారావు, ఆర్ఐ రాపర్తి అప్పలరాజు, చైర్మన్ లంకలపల్లి రాంబాబు, ఎఎస్ఐ ప్రసాదరావు, విఆర్ఒ వేణుగోపాల్ బృందం శుక్రవారం నాటికి ఖాళీ చేయకపోతే శనివారం తామే యంత్రంతో తొలగిస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న జోగినాయుడు

హబీబ్ మృతి తీరనిలోటు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖలో మూడు దశాబ్దాల పాటు వివిధ క్యాడర్లలో పనిచేసి అందరి మన్ననలు పొందిన విశ్రాంత ఎంపిడిఒ హబీబ్ మృతి తీరనిలోటని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యాన సోమవారం సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, ఎస్. జోగి నాయుడు, డాక్టర్ కె. పాండు రంగారావు, లాడి వాసుదేవరావు, గుడ్ల జగ్గారావు, చేబ్రోలు సురేష్, జామి లక్ష్మణరావు, నల్లాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడి రవికృష్ణ

యాజమాన్య పద్ధతులతో లాభాలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గొర్రెలు, మేకలు పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా లాభాలు పొందవచ్చని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మట్ట రవికృష్ణ అన్నారు. మండలంలోని అనంతగిరిలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఇప్పిలి జగదీష్ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన గొర్రెలు, మేకలు పెంపకం దారులు అవగాహనా సదస్సులో పాల్గొన్నారు. ముగజీవాల పెంపకంపై రైతులకు మెలుకువలతో పాటు పలు సూచనలు చేశారు. గొర్రెలకు, మేకలకు తరచూ సోకే వ్యాధులపైన రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి సచివాలయం పరిధిలో సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పెంపకందారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు పశు వైద్యాధికారి మెట్ట పాపారావు, గ్రామపెద్దలు మరడ దుర్యోధనరావు, ఉంగ భుజంగరావు, సిబ్బంది పూర్ణిమ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం గ్యాస్ ఏజెన్సీకి బాధ్యత అప్పగింత

ప్రజాశక్తి- పొందూరు

స్టాక్ అప్పగిస్తున్న తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు

పట్టణంలో ఉన్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ బాధ్యతలను రణస్థలం గ్యాస్ ఏజెన్సీకి సోమవారం తహశీల్దార్ ఆర్.వెంకటేష్ రామానుజులు అప్పగించారు. గ్యాస్ డెలివరీ సమయంలో బిల్లు కంటే అదనంగా వసూళ్లు చేస్తున్న విషయంపై పట్టణంలో పలువురు మహిళలు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో డీఎస్ఒ జి.సూర్య ప్రకాష్, తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు విచారణ జరిపారు. ఈ విచారణలో రూ.40 నుంచి రూ.50 అదనంగా వసూళ్లు చేస్తున్నట్లు నిరూపణ కావడంతో కలెక్టర్‌కు దీనిపై నివేదిక అందించారు. నివేదిక ఆధారంగా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆదివారం రాత్రి గ్యాస్ కార్యాలయం, గొడౌన్‌లను సీజ్ చేశారు. గ్యాస్ వినియోగదారులు ఇబ్బంది పడకుండా చూడాలన్న జెసి ఆదేశాల మేరకు తహశీల్దార్ సోమవారం గ్యాస్ ఏజెన్సీ బాధ్యతలను తాత్కాలికంగా రణస్థలం గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. గొడౌన్‌ను సీజ్ చేసే సమయంలో స్టాక్ వివరాల మేరకు పొందూరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, విఆర్ఒలు ఈశ్వరరావు, శంకరరావు సమక్షంలో రణస్థలం ఏజెన్సీకి అప్పగించారు. వినియోగదారుల నుంచి అదనంగా వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సాగునీటి కాలువా... డంపింగ్ యార్డా!

కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం

కొత్తూరు: మండల కేంద్రమైన కొత్తూరులోని హడ్డుబంగి గెడ్డ కాలువ ఇరు వైపులా ఉన్న సాగునీటి కాలువ సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఈ కాలువ నివగాం రోడ్డుకి అనుకుని రెల్లివీధి మధ్యలో ఉంది. ప్రస్తుతం ఈ కాలువ డంపింగ్ యార్డును తలపిస్తుంది. కొత్తూరు లోని షాపుల యజమానులు వినియోగిస్తున్న చెత్తా, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థ వస్తువులు, టిఫిన్ సెంటర్లు, భోజన హోటళ్ల యజమానులు వినియోగిస్తున్న వర్థపదార్థాలు, పాడైన కూరగాయలు, చికెన్, మటన్, సెల్యూన్ షాపుల వ్యర్థాలు, కొబ్బరి బొండాలు వివిధ రకాల చెత్తా చెదారాలు కాలువలో పారబోస్తున్నారు. అవి కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ఇరువైపులా నడుస్తున్న పాదచారులు, వాహనదారులు దుర్వాసన తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కాలువలో చెత్త పేరుకుపోవడంతో వర్షాకాలం వచ్చేనాటికి రోడ్లపైకి సాగునీరు పారుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా పూడికతీత పనులు పంచాయతీ ఆధ్వర్యాన అరకొరగా పనులు చేస్తున్నారు. అయినా మళ్లీ యథావిధిగా కాలువలో చెత్త పేరుకుపోతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సత్వరమే ఫిర్యాదులు పరిష్కరించాలి

పరిశీలిస్తున్న ఆర్‌డిఒ వెంకటేష్

ప్రజాశక్తి- పలాస

గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆర్‌డిఒ జి.వెంకటేష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుంచి రెవెన్యూ అధికారులు పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్ పరిధిలో సుమారు 238 ఫిర్యాదులు పరిష్కరించాల్సి ఉండగా, 200 ఫిర్యాదులు పరిష్కరించామని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం పరిశీలన

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ఆర్‌డిఒ పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న గదుల్లోకి వెళ్లారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆయనతో ప్రిన్సిపాల్ కె.నర్సింహమూర్తి ఉన్నారు.

గోవిందరావును పరామర్శిస్తున్న సీతారాం

తమ్మినేని పరామర్శ

బూర్జ: వైసిపి మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావును మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం పరామర్శించారు. గోవిందరావు అత్తయ్య అమ్మడమ్మ ఇటీవల మృతి చెందడంతో మండలంలోని మదనాపురంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండలంలోని గుత్తావల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బొడ్డేపల్లి నారాయణ మూర్తి తల్లి లక్ష్మి మృతి చెందడంతో నారాయణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు సర్పంచ్‌లు బూరి శ్రీరామ్మూర్తి, బొడ్డేపల్లి వెంకట సత్యం, వావిలపల్లి గోవిందరావు, వి.మురళీకృష్ణతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

సంపద సృష్టి కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి- బూర్జ

గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాల పని తీరును మెరుగుపర్చాలని ఎంపిడిఒ తిరుపతిరావు సూచించారు. సోమవారం మండలంలోని అల్లినలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఒకవైపు గ్రామంలో పేరుకుపోయిన చెత్తను సేకరించడంతో పాటు మరోవైపు వ్యవసాయానికి అవసరమైన ఎరువు తయారు చేయడమే కాకుండా తద్వారా పంచాయతీలకు ఎంతో ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందన్నారు. అయితే కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కేంద్రాల నిర్వహణ కొన్నిచోట్ల పూర్తిగా మూతపడ్డాయన్నారు. అల్లెనలో చెత్త సంపద కేంద్రం పనితీరు బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయనతో సర్పంచ్ ప్రతినిధి జడ్డు మహేశ్వరరావు, కార్యదర్శి అన్వర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ తిరుపతిరావు

మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఇఒలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మున్సిపల్ పరిధిలోని పంజా ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి సైన్స్ క్విజ్, వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాథమిక స్థాయి సైన్స్ క్విజ్ పోటీ విజేత ఎంపిపిఎస్ ఇన్నేసుపేట విద్యార్థులు, ప్రాథమికోన్నత స్థాయి క్విజ్ పోటీ విజేత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్ఛాపురం విద్యార్థులు విజయం సాధించారు. సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతగా మండపల్లిలో జిల్లా పరిషత్ విద్యార్థులు, వైజ్ఞానిక చర్చ విభాగంలో విజేతలుగా కొత్తశాసనంలో జిల్లా పరిషత్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి విజేతలకు మంగళవారం పలాసలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఇఒలు కురమాన అప్పారావు, ఎస్.విశ్వనాథం తెలిపారు. ఇటువంటి వైజ్ఞానిక పోటీలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అభివర్ణించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మిబాయి, కామరాజు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా

మండలంలోని వసుంధరలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా సోమవారం పరిశీలించారు. పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే చాపరలోని రక్షిత తాగునీటి పథకం నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈయనతో పాటు సర్పంచ్ బోసి రామారావు, కార్యదర్శి చింతల అప్పారావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి

రాధాకృష్ణను సన్మానిస్తున్న అనిల్‌కుమార్

శ్రీకాకుళం అర్బన్ : విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని జూనియర్ చాంబర్స్ ఆఫ్ ఇండియా జైన్ ట్రైనర్ రాధాకృష్ణ సూచించారు. నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం జూనియర్ ఛాంబర్ ఆఫ్ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యాన విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కూన అనిల్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ చివరి ఏడాదిలో ఉన్న విద్యార్థులకు ఈ అవగహన సదస్సు ఎంతగానో దోహదపడుతుందన్నారు. జెసిఐ వ్యవస్థాపకులు జామి భీమశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ కె.శివశంకర్, డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి హాజరయ్యారు. ట్రైనర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంచడానికి ప్రభుత్వాలు అత్యంత శ్రద్ధ చూపుతున్నాయన్నారు. జెసిఐ కార్యదర్శి తమ్మినేని ఉషారాణి, కోశాధికారి బొడిగి మధు, జోన్ కో-ఆర్డినేటర్ వరలక్ష్మి, ఐ.లావణ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

రక్తదానం చేస్తున్న ప్రశాంత్

ప్రజాశక్తి- కవిటి

రక్తదాతలు ప్రాణప్రదాతలని హెల్పింగ్ హేండ్స్ సభ్యుడు కాళీ సాహు అన్నారు. ఇచ్ఛాపురంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాపాకపుట్టుగకు చెందిన వ్యక్తికి అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది.

సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న బొరివంతకు చెందిన బి.ప్రశాంత్ రాత్రి సమయమైనా ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన ప్రశాంత్‌కు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి- కవిటి

మోటారు వాహనాల చట్టం కింద రాష్ట్రంలో కొత్తగా అమల్లోకి వచ్చిన నిబంధనలు వాహన దారులు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించే వాహనదారులకు కొత్తగా అమల్లోకి వచ్చిన జరిమానాలు విధిస్తామని ఎస్ఐ వి.రవివర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇకపై వాహనదారుడు లైసెన్స్ లేకుండా బండి నడిపితే రూ.5 వేలు, హెల్మెట్ ధరించకపోతే రూ.వెయ్యి, ఇన్స్యూరెన్స్ లేకపోతే మొదటిసారి రూ.2 వేలు, రెండోసారి రూ.4 వేలు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే మొదటి సారి రూ.1500, రెండోసారి రూ.10 వేలు, ప్రమాదకర డ్రైవింగ్ చేస్తే మొదటి సారి రూ.5వేలు, రెండోసారి రూ.10వేలు, ముగ్గురు బండిపై వెళ్తూ డ్రైవింగ్ చేస్తే రూ.వెయి చొప్పున జరిమానా విధిస్తామన్నారు. వాహనదారులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే దొంగతనాల నివారణలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోకి అనుమానత వ్యక్తులు ఎవరైనా కొత్తగా వచ్చినట్టయితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్న సుబ్బారాయుడు

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరిస్తోందని, ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 11న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్, ఆఫీస్ సిబ్బంది, స్కూల్ స్వీపర్ల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించకుండా గాలి కొదిలేశారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 వేల మంది ఔట్‌సోర్సింగ్ విభాగంలో కార్పొరేషన్లలో, మున్సిపాలిటీల్లో, నగర పంచాయతీల్లో పని చేస్తున్నారని, పర్మినెంట్ సిబ్బంది పెండింగ్ సరెండర్ లీవుల విడుదలపై డిఎల విడుదలపై బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. మరోవైపు ఆప్కాస్‌ను రద్దు చేస్తున్నట్టు మంత్రివర్గం పేర్కొనడమే కాకుండా రెండు బడా కంపెనీలకు కట్టబెట్టే యోచన చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి, అప్పలరాజు, అధ్యక్షుడు కె.వేణుగోపాల్, జె.గురుమూర్తి, ఆర్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పన్ను బకాయిలు చెల్లించాలి

ఇచ్ఛాపురం : ఆస్తి పన్ను బకాయిలు సకాలంలో చెల్లిస్తే మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని కమిషనర్ ఎన్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ సంచాలకులు ఆదేశాలు మేరకు మున్సిపల్ సచివాలయం వారీగా ఆస్తి పన్ను బకాయిదారుల జాబితాలను ఆయా సచివాలయాల్లో, పురపాలక సంఘం కార్యాలయంలో ఉంచామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చిన బడ్జెట్

ఆమదాలవలస: కూటమి ప్రభుత్వం శాసనసభలో తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా ఉండటం చూసి వైసిపి నాయకులు ఓర్వలేక విమర్శించడం సిగ్గు చేటని మాజీ ఎమ్మెల్యే పేరుకట్ల విశ్వప్రసాదరావు అన్నారు. సోమవారం పట్టణ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురై అతలా కుతలమైందన్నారు. సిఎం చంద్రబాబు తన మేధోశక్తితో రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ రూ.3.24 లక్షల కోట్లతో పూర్తిస్థాయి బడ్జెట్.ను ప్రవేశపెట్టి అన్ని వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నూక రాజు, నందివాడ గోవిందరావు, కిల్లి సిద్దార్థ, లంక జగన్నాథం నాయుడు, తాడేల వెంకటరమణ, కూన అప్పల నాయుడు, నేతింటి

ఆమదాలవలస : మాట్లాడుతున్న విశ్వప్రసాదరావు

జ్యోతీశ్వరరావు, తంగి గురయ్య, లావేటి పూర్ణారావు, అప్పలనాయుడు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: వైసిపి పాలన వల్ల ఐదేళ్లలో రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని, అభివృద్ధి కుంటు పడిందని టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్ అన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత శాసన సభలో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్లో ఎన్‌టిఆర్ భరోసా, తల్లికి వందనంతో పాటు అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సింతు, సుధాకర్, గొండు వెంకటరమణ మూర్తి, చిట్టి నాగభూషణం, ప్రధాన విజయరాం, ఎన్‌వి రమణ మాదిగ, కొమనాపల్లి రామరాజు, వెంకన్న యాదవ్, అందవరపు సంతోష్ కుమార్, కొయ్యాన జగదీష్, సిమ్మ శ్రీను పాల్గొన్నారు.

టెక్కలి : రాష్ట్ర పునర్నిర్మాణానికి అనుకూలంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, కోళ్ల లవకుమార్, మెండ దమయంతి, పోలాకి షణ్ముఖరావు, దల్లి ప్రసాద్‌రెడ్డి, కోళ్ల కామేష్, సోడిమూడి కిరన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

పలాస: ప్లాస్టిక్ వాడడం ద్వారా పర్యావరణం నాశనమవుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ టీములు, టాస్క్ ఫోర్స్ కో-ఆర్డినేటర్లతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశిత లక్ష్యాలకు లోబడి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ప్లాస్టిక్ వాడకాలని శత శాతం నిషేధించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నివారించేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. వ్యాపారస్తులను చైతన్యపరచి, ప్లాస్టిక్‌ను వాడితే జరిగే నష్టాన్ని తెలియజేస్తామన్నారు. ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా జ్యూట్ బ్యాగులు, గుడ్డ సంచులను ప్రజలకు అందించే విషయాన్ని పరిశీలించాలన్నారు. పొదుపు సంఘాలతో సమన్వయపర్చుకుని ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు అందించే విషయంలో మహిళా సంఘాల సహకారాన్ని తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో సచివాలయం ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలో ప్లాస్టిక్‌ను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని మెట్టక్కివలసలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తున్న వ్యక్తిపై సచివాలయ వార్డు



స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ సామాన్లు

శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు దాడి చేసి పట్టుకొని ప్లాస్టిక్ సామాన్లు స్వాధీన పర్చుకుని జరిమానా విధించినట్టు తెలిపారు. 2016 చట్టం ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉన్నందున ఎవరైనా ప్లాస్టిక్ వస్తువులు విక్రయించినా, కలిగి ఉన్నా చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కుమార్ రాజా

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వేమన కవితాలయం (శ్రీకాకుళం) తపస్వి మనోహరం (హైదరాబాద్) సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఉగాది-2025 పురస్కారం కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి బి.కుమార్ రాజా ఆవిష్కరించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వేమన కవితామయం అధ్యక్షులు మహ్మద్ రఫీతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ డిప్యూటీ లైబ్రరియన్ వి.వి.జి. శంకరరావు తదితరులు హాజరయ్యారు.

నేటి నుంచి జాతీయస్థాయి గోకార్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఈ నెల 4,5,6,7 తేదీల్లో జాతీయ స్థాయి గోకార్టింగ్ ఛాంపియన్ షిప్ సీజన్-2 పోటీలను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 17 బృందాల ద్వారా 500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఆటో మొబైల్ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ గోకార్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఎండ్యూరెన్స్, ఇన్నోవేషన్, బిజినెస్ ప్లాన్, స్కిడ్ప్యాడ్, ఆటోక్రాస్ విభాగాలపై ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో పెట్రోల్ ఆధారితమైనవి 11, ఎలక్ట్రికల్ ఆధారితమైనవి ఆరు బృందాలు ఉన్నాయన్నారు. న్యాయనిర్ణేతలుగా ఆటోమొబైల్ రంగంలో నైపుణ్యం ఉన్న వ్యక్తులు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. నైపుణ్యం కనబర్చిన విద్యార్థులకు రూ.4 లక్షల విలువైన నగదు బహుమతులను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలకు కన్వీనర్‌గా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, కో-కన్వీనర్లుగా డీన్ ఆరెడ్డీ డాక్టర్ డి. శ్రీరాములు, ఇసిఇ హెచ్ఒడి డాక్టర్ వి.అశోక్‌కుమార్, సిఎస్ఇ హెచ్‌డి డాక్టర్ వై.రమేష్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘువీర్, దొంటికురిటిలతో పాటు స్టూడెంట్ కన్వీనర్లుగా పి.ఉదయ్‌కుమార్, బి.సాయి సాకేత్లు వ్యవహరిస్తున్నట్టు తెలిపారు.

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఎచ్చెర్ల నియోజకవర్గంలో సాగునీటి సమస్యను, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి తదితర అంశాలను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అసెంబ్లీలో సోమవారం ప్రస్తావించారు. 2014-19 హయాంలో నారాయణపురం ప్రాజెక్ట్ ఆధునీకరణకు నిధులు మంజూరైనా, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని, కాలువల్లో పూడికతీత పనులు కూడా చేపట్టలేదన్నారు. దీంతో ఎచ్చెర్ల మండలంలోని శివారు గ్రామాలకు సాగునీరు అందక అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. మడ్డువలస ఫేజ్-2కు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. సాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో పదుల సంఖ్యలో మందుల పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల వారికి ఇవ్వడం బాధాకరంగా ఉందన్నారు. పరిశ్రమలు విడిచిపెట్టిన వ్యర్థజలాలు సముద్రంలోకి విడిచిపెట్టటంతో చేపలు వేట లేక మత్స్యకారులు బతుకు తెరువుకోసం వలసలు వెళ్లి బతుకుతున్నారన్నారు. వీటిపై దృష్టి పెట్టి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి

విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి

ప్రజాశక్తి- కవిటి

విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకల్లో భాగంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్, సెంపోజియం, వైజ్ఞానిక ప్రదర్శనల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రాథమిక స్థాయి క్విజ్ పోటీల్లో గొల్ల కరాపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, కవిటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం, కమలాయిపుట్టుగ పాఠశాల విద్యార్థులు మూడవ స్థానం సాధించారు. సెకండరీ విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానం, కుసుంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. సింపోజియం పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి విద్యార్థులు ప్రథమ స్థానం, ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానం, శిలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రాథమిక స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతకొజ్జిరియా మొదటి స్థానం, సిహెచ్ కాపాస్కుద్ది ప్రాథమికోన్నత పాఠశాల రెండో స్థానం, కవిటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

కోటబొమ్మాళి : అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

హెల్మెట్ తప్పనిసరి

కోటబొమ్మాళి: వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలని ఎస్ఐ వి.సత్యన్నారాయణ అన్నారు. మండలంలోని జాతీయ రహదారి జర్జంగి సమీపంలో హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనం నడుపుతున్న వాహనదారులకు సోమవారం అవగాహన కల్పించారు. ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్సుతోపాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠినమైన కేసులతోపాటు జరిమాన విధిస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు సిబ్బంది సిహెచ్.దుర్గారావు ఉన్నారు.

సరుబుజ్జిలి: రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కొత్త ట్రాఫిక్ నిబంధనల మేరకు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే సోమవారం ఎస్ఐ బి. హైమావతి ఆధ్వర్యంలో పోలీసులు సరుబుజ్జిలి మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ లేని పలు ద్విచక్ర వాహనదారులను గుర్తించి అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు పోలీసు రవాణా శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనదారులు సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా రాకపోకలు సాగించాలన్నారు.

నడకతో ఆరోగ్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నడక ద్వారా ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చని, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆనందంగా జీవించవచ్చని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ అన్నారు. మారుతి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నగరంలోని డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ గవర్నర్ మురళీధర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఫెలోషిప్ (ఎంజిఎఫ్)లో సీనియర్ సభ్యులు చేరాలని తద్వారా వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దేశ విదేశాల్లో మరిన్ని సేవలను విస్తరించే అవకాశం ఉంటుందన్నారు. వాకర్స్ పూర్వక గవర్నర్లు పీజీ గుప్త, సత్యనారాయణ, డిప్యూటీ గవర్నర్ సుగంధం సంజీవరావు, కోశాధికారి బసవరాజు, వాకర్స్ ప్రతినిధులు కొంక్యాన వేణుగోపాల్, ఎస్. జోగినాయుడు, మారుతీ వాకర్స్ నూతన అధ్యక్షుడు పొట్నూరు నాగేశ్వరరావు, జేసీస్ కార్యదర్శి తమ్మినేని ఉషారాణి మాట్లాడారు.

మాట్లాడుతున్న మురళీధర్

వాకర్స్ గవర్నర్ మురళీధర్ చేతులమీదుగా మారుతి వాకర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు పొట్నూరు నాగేశ్వరరావు, కార్యదర్శి నారాయణమూర్తి, నిర్వాహక కార్యదర్శి ఎస్.రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ బోయిన విశ్వనాథం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జాలివాకర్ వెంకటరావు, ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు, యోగా గురువు ఓంకార స్వామి, వై.శ్రీనివాసరావు, కోరాడ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

'రవీంద్రభారతి' ఉపాధ్యాయుల ఆకలికేకలు

జీతాలు చెల్లించని యాజమాన్యం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని వరదావారి క్వార్టర్స్‌లో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో ఉపాధ్యాయులకు సకాలంలో గడచిన కొన్ని నెలలుగా జీతాలు అందకపోవడంతో ఉపాధ్యాయులు పాఠాలు బోధించేందుకు పాఠశాలకు రాకుండా డుమ్మా కొట్టారు. శనివారం తరగతి గదులకు పాఠాలను బోధించే ఉపాధ్యాయులు హాజరు కాకపోవడంతో విద్యార్థులే వారి తరగతి గదుల్లో ఉపాధ్యాయుల అవతారం ఎత్తినట్లు పలువురు విద్యార్థులు చెబుతున్నారు. యాజమాన్యం తప్పుడు నిర్ణయాలు, నిర్లక్ష్య ధోరణితో తమ పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుందని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు

రవీంద్రభారతి పాఠశాల

ప్రారంభం కానున్నాయని పాఠశాల యాజమాన్యం ఇలా వ్యవహరిస్తుంటే విద్యార్థుల భవిష్యత్ ఏమిటని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ దినేష్‌ను వివరణ కోరగా జీతాలు చెల్లించకపోవడం నిజమేనని, సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లానని, ఒకటి, రెండు రోజుల్లో జీతాలు చెల్లిస్తారని బదులిచ్చారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న చంద్రమోహన్

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పది నియోజకవర్గాల్లోని ప్రజాసమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సోమవారం ఆయనను కలిసి సమస్యలను వివరించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమంలో పలు సమస్యలపై వినతులు అందుతున్నాయని, వాటిని పరిష్కరించు కునేందుకు ఆయన నేరుగా జిల్లా అధ్యక్షులకు పంపిస్తున్నారని వివరించారు. జిల్లాలోని ఆమదాలవలస, పలాస, శ్రీకాకుళం, టెక్కలి నియోజకవర్గాల ప్రజల నుంచి అనేక సమస్యలపై వినతులు అందినట్టు వివరించారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలపై క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టేందుకు సహకరించాలని కోరారు. మంగళగిరి కార్యాలయం నుంచి వచ్చిన వినతులను కలెక్టర్‌కు అందజేశారు. అలాగే జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలకు జనసేన సభ్యులకు అనుమతించాలని కోరారు.

సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

శ్రీకాకుళం అర్బన్: సీనియర్ ఐపిఎస్ అధికారి, అదనపు డిజి పి.వి.సునీల్ కుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎయిమ్స్, దళిత జెఎసి సంయుక్తంగా నిరసన చేపట్టారు. సోమవారం నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దళిత ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సునీల్ కుమార్‌పై ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా వేధించడం తగదని ఎయిమ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రైవ్యాండో శ్రీను, దళిత సంఘాల జెఎసి నాయకులు కంఠ వేణు ఆరోపించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సస్పెన్షన్‌ను ఖండిస్తూ నిరసన చేపట్టారు. ఆయనపై ప్రభుత్వం వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఫారిన్ లీవ్ పెట్టి తన సొంత ఖర్చులతో విదేశీ పర్యటనలకు వెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఆయన పోరాడుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు యజ్జల గురుమూర్తి, పురుషోత్తం, రాంబాబు, పెయ్యల చంటి, భూషణ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దళితసంఘాల నాయకులు

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- పాతపట్నం

నియోజకవర్గంలో ఇండస్ట్రీరియల్ పార్కును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన అసెంబ్లీలో ప్రస్తావించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు ఎక్కువగా వ్యవసాయాన్ని నమ్ముకుని కూలీలుగా చేసుకుంటున్నారని అన్నారు. అన్ని రకాల వనరులు ఉన్నా నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ఇండస్ట్రీరియల్ పార్కును ఏర్పాటు చేస్తే ఉపాధి లభిస్తుందని అన్నారు.

రోడ్డును పరిశీలిస్తున్న ప్రవీణ్ కుమార్

సమస్యల పరిష్కారానికి కృషి

నరసన్నపేట: మండలంలోని గోకయ్యవలస పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన పార్టీ నాయకులు బలగ ప్రవీణ్ కుమార్ భరోసా ఇచ్చారు. గోకయ్యవలస పంచాయతీలోని గ్రామాలను సోమవారం పరిశీలించారు. డ్రెయినేజీ వ్యవస్థ బాగులేక మురికి నీరు వీధుల వెంబడి పారుతుందని, దానివల్ల దోమల విస్తరించి రోగాల బారిన పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ప్రవీణ్‌కుమార్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. స్థానిక జనసేన నాయకులు ఎన్ని శ్రీధర్ పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

మహిళా సాధికారతపై వ్యాసరచన పోటీలు

శ్రీకాకుళం అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా సాధికారితపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నగర మహిళా పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ త్రినేత్రి పోటీలను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్య చంద్రరావు పోటీ పరీక్షలను పర్యవేక్షించారు. మహిళా కళాశాలకు చెందిన 92 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. మహిళా ఎస్ఐ లక్ష్మి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పతకాలతో విజేతలు

కరాటేలో నాలుగు పతకాలు

కోటబొమ్మాళి: విశాఖపట్నం పి.ఎం.పాలెం జీవీఎంసి కమ్యూనిటీ హాల్‌లో విక్టరీ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యాన వింగ్స్ షాడో కాన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలో కోటబొమ్మాళి మండలానికి చెందిన సెన్‌షయ్ గౌతమ్ కుమార్ వద్ద శిక్షణ పొందుతున్న నలుగురు విద్యార్థులు విజేతక నిలిచారు. జి.సుషీల్ తరంగ్ పదేళ్ల విభాగంలో స్వర్ణం, కుమిటి విభాగంలో ఫిమేల్ కేటగిరిలో కటాసలో వెండి, 14 ఏళ్ల కాటాస్ విభాగంలో సిహెచ్.శివబాలాజీ వెండి, ఏడేళ్ల విభాగంలో యు. నెహాగాయత్రీకి కాంస్య, ఎనిమిదేళ్ల విభాగంలో యు.శర్వానందకుమార్ కాంస్య పతకాలు గెలుపొందారు. విజేతలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, విక్టరీ కరాటే అసోసియేషన్ చీఫ్ ఆర్.మల్లికార్జున్ గౌడ్‌లు బహుమతులను అందజేశారు. విజేతలకు కళింగ కోమట్ల రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోయిన రమేష్ అభినందనలు తెలిపారు.

తహశీల్దార్ పాఠశాల సందర్శన

పాతపట్నం: కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్ మండలంలోని బైదలాపురంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల సోమవారం సందర్శించారు. విద్యార్థులకు బోధిస్తున్న అంశాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బోధనా సామగ్రి, మరియు పాఠ్యప్రణాళికలను తనిఖీ చేశారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థుల సంసిద్ధత గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తరగతి గదులు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, కిరాణా స్టోర్ రూమ్ పరిశీలించారు. విద్యార్థులకు

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహశీల్దార్ కిరణ్‌కుమార్

అమలవుతున్న మెనూ, ఆహార పదార్థాలు నిల్వలు, వంట చేస్తున్న తీరును పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ

కోటబొమ్మాళి: వికలాంగ పిల్లలకు సమగ్ర శిక్షా అభియాన్ భవితా కేంద్రంలో అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలు వరమని ఎంఇఒ ఎల్.వి.ప్రతాప్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో వికలాంగులకు ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ గేదెల కిరణ్‌కుమార్ అందిస్తున్న సేవలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ డబ్బీరు గోవిందరావుతో కలిసి సోమవారం పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ పొందిన సేవలతో పాటు రోజూ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇళ్ల వద్ద వ్యాయామాలు చేయించాలన్నారు. ఐఇఆర్‌పి ఆరంగి దేవమణి, వికలాంగుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

పాతపట్నం: నాలుగు మాసాలు దాటిన ప్రతి పశువుకూ తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్‌రావు సూచించారు. మండలంలో కాగువాడలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ ఆరో విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశుపోషకులు అందరూ వినియోగించుకోవాలన్నారు. మండలంలో 13,200 పశువులకు టీకాలు వేయడానికి లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు, అందుకు నాలుగు టీములు బృందాలుగా ఏర్పడి ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు చెప్పారు. కొరసవాడ పశువైద్యాధికారి డాక్టర్ పి.అనిల్, సిబ్బంది

పాతపట్నం : పరిశీలిస్తున్న కరుణాకరరావు

చినబాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: 456 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో రామయ్యపేట, బావాజీ పేట, ఊడికలపాడు, గవరంపేట, గుంజిలోవ గ్రామాల్లో టీకాలు వేశారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎఐవైఎఫ్ నాయకులు

హోంగార్డులను ఎపికి బదిలీ చేయాలి

శ్రీకాకుళం అర్బన్: విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉండిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హోంగార్డులను స్వస్థలాలకు బదిలీ చేసి స్థానికంగా కొనసాగించాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాసరావు కోరారు. సోమవారం జిల్లా అదనపు పోలీసు సూపరెంటెండెంట్ కె.వెంకటరమణను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విభజన సమయంలో సొంత రాష్ట్రానికి పంపాల్సిన హోంగార్డులను అక్కడే కొనసాగిస్తున్నారని, అరకొర వేతనాలతో వారు అక్కడ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 11ఏళ్లుగా స్వస్థలాలకు బదిలీ చేయాలని వారు కోరుతున్నా రెండు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిని స్వస్థలాలకు తీసుకురావాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వాసు, ఉపాధ్యక్షులు వేణు, వసంతరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లావణ్య

సైబర్ నేరాలపై అప్రమత్తం

పాతపట్నం : సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న దొంగతనాలపై, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.లావణ్య అన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా బడ్డుమర్రిలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ వచ్చినా, మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా తెలియని వ్యక్తులు సంతరించినా వెంటనే టోల్ ఫ్రీ నంబరుకు, పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందజేయా లన్నారు. నాటుసారా, గంజాయి, మద్యం విక్రయించినా, తరలించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలరించిన హరికథ

కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగలోని చక్ర పెరుమాళ్ స్వామి డోలోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి రామచంద్రాపురానికి చెందిన యండమూరి శిఖామణి (భాగవతారణి) చేసిన హరికథ గానం ఆహుతులను అలరించింది. కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.